


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


చంద్రగిరిలో ఏనుగుల బీభత్సం..
రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 222 | సోమవారం 17 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


# మేడారం వనదేవతల సమక్షంలో చేయూత పెన్షన్లకు శ్రీకారం



## ములుగు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం

మేడారం వనదేవతల సమక్షంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయూత పెన్షన్లకు శ్రీకారం చుట్టారు. చేయూత పెన్షన్ల కొత్త లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. మేడారంలో సీఎం ఆదివారం పర్యటి ంచారు. సమ్మక్క–సారలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. సమ్మక్క–సారలమ్మకు నిలువెత్తు బంగారం సమర్పించారు. **మిగతా2లో**

## కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్.. నాది సోషల్ జస్టిస్




తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ పార్టీ రాజకీయ వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హనుమకొండ జిల్లా పరకాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. **మిగతా2లో**

# తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకం

## అకౌంట్లోకి నేరుగా రూ.1.50 లక్షలు.. ఈ ఒక్క పని చేస్తే చాలు..

ఆటో డ్రైవర్లకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ తెలిపింది. ఎలక్ట్రిక్ ఆటోలపై భారీ సబ్సిడీ అందించనుంది. ఈ మేరకు కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ స్కీమ్ ద్వారా ఏకంగా రూ. 1.50 లక్షల వరకు సబ్సిడీ పొందవచ్చు. ప్రస్తుం ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా కూడా మార్చుకోవచ్చు.తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనా లను ప్రోత్సహించేందుకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణ ప్రాంతాల్లో కాలుష్యా న్ని తగ్గించేందుకు నూతన సంస్కరణలు చేపట్టింది. అందులో భాగంగా ఈ–ఆటోలు **మిగతా2లో**



## చేతబడుల కలకలం క్షుద్ర రాజకీయాలపై రేవంత్ రెడ్డి సంచలన హెచ్చరికలు.!



**బీఆర్ఎస్ కౌంటర్.. పరువు నష్టం దావా**

**రాజకీయాల్లో కొత్త చర్చ**

రాష్ట్ర రాజకీయా ల్లో ఊహించని మలుపు చోటు చేసుకుంది. ప్రజా సమస్యలపై చర్చ జరగా ల్సిన వేదిక లపై ఇప్పుడు 'చేతబడులు', 'క్షుద్ర పూజలు' అనే అంశాలు ప్రధానాంశంగా**2లో**

## బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



● నిర్మాత బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరు ● నవ దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి ● సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా హాజరు ● వేడుకకు హాజరైన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ కుమార్తె జనని–సూర్య తేజ వివాహ వేడుకకు తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శు భాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో **మిగతా2లో**

# మోదీ ఫొటో కావాలంటే సన్నబియ్యం డబ్బులివ్వండి

స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని ఫొటోకు మంత్రి ఉత్తమ్ షరతు
సన్న బియ్యానికి కేంద్రం పూర్తి నిధులిస్తేనే ఫొటో ముద్రిస్తామని స్పష్టం
పేదల రేషన్ కార్డుల విషయంలో రాజకీయాలు వద్దని హితవు **2**
రాష్ట్రం సన్నబియ్యం ఇస్తుంటే, కేంద్రం దొడ్డు బియ్యమే ఇస్తోందని విమర్శ
ప్రొటోకాల్ ప్రకారం రేషన్ షాపుల్లో ఇప్పటికే ప్రధాని ఫొటో ఉందని వెల్లడి



# వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర

● వచ్చే వారం నుంచి వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు ● పారదర్శకతే లక్ష్యంగా టీజీపీఎస్సీ నియామక ప్రక్రియ ● ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షల నిర్వహణకు సర్కార్ ప్లాన్ ● ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ పూర్తి చేశామన్న సీఎం రేవంత్ ● వదంతులు నమ్మొద్దని, ప్రిపరేషన్‌పై దృష్టి పెట్టాలని యువతకు సూచన






# ట్రంప్‌ను 'ఫుడ్ ట్రక్'తో పోల్చిన ఇరాన్..

హర్మూజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ గట్టి కౌంటర్
ముందు సొంత భద్రత చూసుకోవాలంటూ ట్రంప్‌కు ఘాటు సూచన
ఈ వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య మరింత పెరిగిన దౌత్యపరమైన వేడి

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తా మన్న తమ హెచ్చరికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఇరాన్ తీవ్రస్థాయిలో బదులిచ్చింది. ట్రంప్‌ను ఒక 'ఫుడ్ ట్రక్'తో పోలుస్తూ ఎద్దేవా చేయడమే కాకుండా, ముందు ఆయన **2లో**




## అధికారమే లక్ష్యంగా భాజపా కసరత్తు ప్రజల సమస్యల వేదికగా బస్సు యాత్ర..!

తెలంగాణలో రాబోయే రోజుల్లో అధికారమే ప్రధాన లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన రాజకీయ వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగానే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా భారీ బస్సు యాత్ర చేపట్టేందుకు కసరత్తు వేగవంతం చేసింది. ప్రజలకు మరింత చేరువై, వారి ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వారి తరఫున పోరాటాలు నిర్వహించేందుకు ఈ యాత్రను ప్రాతిపదికగా మార్చుకోనుంది. ఈ యాత్ర ద్వారా ప్రతి గ్రామంలోని ప్రజలతో నేరుగా మమేకమై వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకోవాలని భాజపా అధిష్ఠానం నిశ్చయించింది. హైదరాబాద్ కేంద్రంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ బస్సు యాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ మరియు మార్గదర్శకాలను పార్టీ వర్గాలు అధికారికంగా ప్రకటించనున్నాయి.

# కల్తీకి చెక్.. తెలంగాణలో 'టీజీ సేఫ్' ఏర్పాటు..

**ఆహార, ఔషధ నియంత్రణ శాఖలను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**
**'టీజీ సేఫ్' పేరిట కొత్త ఏకీకృత అథారిటీ ఏర్పాటు**
**నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతి నియామకం**
**ఆహార, ఔషధాల కల్తీని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యం**
**నియంత్రణ వ్యవస్థల ఆధునికీకరణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు**



తెలంగాణలో ఆహార, ఔషధాల నాణ్యతను పర్యవేక్షించేందుకు, కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వేర్వేరుగా పనిచేస్తున్న ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), ఔషధ నియంత్రణ (డ్రగ్స్ కంట్రోల్) విభాగాలను విలీనం చేస్తూ ఏకీకృత పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు **2లో**

# మేడారం వనదేవతల సమక్షంలో చేయూత పెన్షన్లకు శ్రీకారం

మేడారం అభివృద్ధి పనులను సీఎం పరిశీలించారు. గట్టమ్మ ఆలయం దగ్గర పంచాయతీరాజ్ శాఖ పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం మేడారం నుంచి సీఎం ములుగు, పరకాల వెళ్లారు. పరకాలలో రూ.443.42కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ములుగులో రూ.868 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

**మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేశాం..**

కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. 16 ఎకరాల్లో రూ.63 కోట్లతో భవన సముదాయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వనదేవతలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. ఆనాడు టీపీసీసీ అధ్యక్షుడిగా ములుగు నుంచే తాను పాదయాత్ర ప్రారంభించానని ప్రస్తావించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని తీరుస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రామప్ప దేవాలయంతో సమానంగా మేడారం అభివృద్ధి చేశామని వెల్లడించారు. త్వరలోనే మల్లూరు నరసింహస్వామి ఆలయానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. జంపన్న వాగును కూడా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

**ములుగు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం**

ములుగు అభివృద్ధికి ఏం కావాలో చెబితే.. నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. చదువు ఒక్కటే ఉద్యోగాన్ని ఇవ్వదని.. స్కిల్స్ కూడా కావాలని సూచించారు. ఇంటర్ తర్వాత విద్యార్థులు స్కిల్స్ నేర్చుకోవాలని అన్నారు. స్కిల్స్ ఉన్నవారికి జర్మనీ, జపాన్, కొరియాలో మంచి అవకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు జర్మనీ, జపాన్, కొరియన్ భాషలు నేర్పిస్తామని చెప్పుకొచ్చారు. రక్తం పంచుకుని పుట్టకపోయినా తమ మంత్రి సీతక్కను సొంత ఆడబిడ్డలాగా చూస్తామని తెలిపారు. ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తోందని ఒకరు సొంత చెల్లినే బయటకు నెట్టివేశారని విమర్శించారు. కుమారుడికి బుద్ధి చెప్పాల్సిన తండ్రి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. బిడ్డకే న్యాయం చేయలేని వారు.. ప్రజలకు న్యాయం చేస్తారా? అని ప్రశ్నించారు. ప్రజలు ఇబ్బందులు పడాలని అఘోరా పూజలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కానీ దేవుడు తమవైపు ఉన్నారని.. వర్షాలు కురిపించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్.. నాది సోషల్ జస్టిస్

హనుమకొండ జిల్లా పరకాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రతిపక్షాల విమర్శలను తీవ్రంగా తిప్పికొట్టారు. 'వెయ్యిమంది కేసీఆర్‌లు ఏకమై వచ్చినా తనను ఏమీ చేయలేరని' అని సీఎం వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన కేవలం తన కుటుంబ శ్రేయస్సుకు సంబంధించిన 'ఫ్యామిలీ జస్టిస్' అయితే, తమ కాంగ్రెస్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం చేసే 'సోషల్ జస్టిస్' అని స్పష్టం చేశారు. గత ఉద్యమకాలాన్ని గుర్తు చేస్తూ.. 'అగ్గిపెట్టె అఘోరా రావు పెట్రోల్ పోసుకుని విద్యార్థులను రెచ్చగొట్టాడు. కేసీఆర్ కుటుంబం వీధి నాటకాలు ఆడితే యువత ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నారు' అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం నిరుద్యోగ యువతను రెచ్చగొట్టి మళ్లీ బలి తీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంపై విమర్శలు గుప్పిస్తూ.. 'కార్యకర్తలు ఇచ్చిన రక్తాన్ని కూడా ప్రైవేట్ ఆస్పత్రులకు అమ్ముకున్న రక్తం పీల్చే రక్తపిపాసులు వారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత, నిరుద్యోగులు రాజకీయంగా ఎవరి ప్రచారాలకు లోనుకావద్దని కోరారు. 'నిరుద్యోగుల కోసం ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపడతాం, శ్రద్ధగా చదువుకోండి. ఆ రాక్షసుల మాటలు నమ్మి మోసపోవద్దు' అని సీఎం సూచించారు. కేసీఆర్ సీఎం అయితే ఆ ఒక్క కుటుం బానికే లాభం జరుగుతుందని, అదే తాను సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎవరికి పదవులు దక్కాయి, తమ పాలనలో ఎవరికి హోదాలు లభించా యో ప్రజలు బేరీజు వేసుకోవాలని సీఎం కోరారు. రాష్ట్రంలో ప్రతి అంశంపైనా రాబోయే సెప్టెంబర్ శాసనసభ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి అన్ని లెక్కలూ స్పష్టంగా చెప్తానని సీఎం స్పష్టం చేశారు. 'గత పాలనలో బోల్తా పడ్డ రాష్ట్ర బండిని మళ్లీ పట్టాలెక్కించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నాం. ప్రజలంతా సహకరిస్తే తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తాం' అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకం..

ఆటో డ్రైవర్లకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ తెలిపింది. ఎలక్ట్రిక్ ఆటోలపై భారీ సబ్సిడీ అందించనుంది. ఈ మేరకు కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ స్కీమ్ ద్వారా ఏకంగా రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ పొందవచ్చు. ప్రస్తుం ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా కూడా మార్చుకోవచ్చు.తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించేందుకు నూతన సంస్కరణలు చేపట్టింది. అందులో భాగంగా ఈ-ఆటోలు కొనుగోలు చేయాలనుకునేవారికి భారీ మొత్తంలో సబ్సిడీ అందిస్తోంది. ఒక్కో వాహనంపై గరిష్టంగా రూ.1.50 లక్షల సబ్సిడీ ఇస్తోంది. మొత్తం 18,766 ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేయాలని ప్రభుత్వ లక్ష్యం నిర్దేశించుకుంది. తొలి దశలో వీటిని అందించాలని భావిస్తోంది. ముందుగా పెట్రోల్, డీజిల్ ఆటోలను దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తారు. అనంతరం వీటిని సబ్సిడీపై లబ్దిదారులకు అందిస్తారు. తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ పథకం ద్వారా దీనిని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ పథకాన్ని స్టార్ట్ చేయనుంది

**ఏకంగా రూ.1.50 లక్షల సబ్సిడీ**

ఆటో డ్రైవర్లు ఎలక్ట్రిక్ రెట్రోఫిట్ కిట్ లేదా ఈ-ఆటో కొనుగోలు చేయడానికి రూ.1.50 లక్షల సబ్సిడీ అనేది అందిస్తారు. ముందుగా ఆటో యూనియన్లతో దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే కిట్ తయారీదారులను ఎంపిక చేయడం, ధరలను ఖరారు చేయడం లాంటి చర్యలు చేపట్టనుంది. సబ్సిడీ అందించేందుకు ఒక ఆన్ లైన్ పోర్టల్ త్వరలోనే ప్రారంభించనున్నారు. ఈ పోర్టల్ ద్వారా డ్రైవర్లు దరఖాస్తు చేసుకుని సబ్సిడీ పొందవచ్చు. ఇక దరఖాస్తులను పరిశీలించడం, ఆర్‌టీఏ డాక్యుమెం ట్లను జారీ చేయడం వంటివి పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతాయి. అర్హులను డీబీటీ ప్రక్రియ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్లలో సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం జమ చేయనుంది. ఈ ప్రక్రియ మొత్తం పాదర్శకంగా మొత్తం ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది త్వరలో విధివిధానాలు జారీ ఈ సబ్సిడీ పథకానికి తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్ 2026గా ప్రభుత్వం నామకరణం చేసింది. రాష్ట్ర కేబినెట్ కూడా ఈ పథకానికి ఆమోదం తెలిపింది. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశ ంలో దీనిని ఆమోదించారు. సోమవారం ఈ పథకానికి సంబంధించి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశముంది. అనంతరం పథకం విధివిధానాలు విడుదల చేయనున్నారు. ఈ పథకంలో భాగంగా డ్రైవర్లకు రెండు ఆప్షన్లు ఉంటాయి. కాంపోనెంట్ ఏ కింద ఇప్పటిక ఉన్న పెట్రోల్, డీజిల్ వెహికల్‌కు ఎలక్ట్రిక్ కిట్ అమర్చుకోవచ్చు. కాంపోనెంట్ బి కింద పాత ఆటోలో స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ వాహనం కొనుగోలు చేసుకోవచ్చు. ఈ రెండు ఆప్షన్ల కింద రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ పొందే అవకాశముంది.

# మోదీ ఫొటో కావాలంటే సన్నబియ్యం డబ్బులివ్వండి

స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రాన్ని ముద్రించాలన్న డిమాండ్‌పై తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. సన్న బియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు సమకూరిస్తేనే, కార్డులపై ప్రధాని ఫొటోను ముద్రించే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చే ఈ పథకం విషయంలో అనవసర వివాదాలు సృష్టించవద్దని ఆయన హితవు పలికారు. సూర్యాపేటలో నిన్న మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ బియ్యం పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేసేందుకు రూ. 14.9 కోట్లు ఖర్చు చేస్తోందని, అయితే కేంద్రం నుంచి కేవలం దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా అవుతున్నాయని ఆయన తెలిపారు. కొందరు తగినంత ఆర్థిక సహకారం అందించకుండానే రేషన్ బియ్యం పంపిణీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పట్ల ఉన్న గౌరవంతో, ప్రొటోకాల్‌కు అనుగుణంగా ఇప్పటికే రేషన్ దుకాణాల్లో ప్రధాని ఫొటోను ప్రదర్శిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన చిత్రాలను కార్డులపై ముద్రించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కల్తీకి చెక్.. తెలంగాణలో 'టీజీ సేఫ్' ఏర్పాటు..

ఈ కొత్త సంస్థకు 'టీజీ సేఫ్' (తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్) అని నామకరణం చేసింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. 'టీజీ సేఫ్' నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతిని నియమిస్తూ సాధారణ పరిపాలన శాఖ మరో జీవోను విడుదల చేసింది. ఆయన గతంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్రంలో ఆహార వ్యాపార కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యత లేని, నకిలీ ఆహార పదార్థాలు, ఔషధాలను నిరోధించి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం తన జీవోలో పేర్కొంది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం-1940 కింద నిబంధనల అమలు, పర్యవేక్షణను బలోపేతం చేయడమే ఈ విలీనం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేసింది. ఈ రెండు విభాగాల లక్ష్యాలు ప్రజారోగ్యం, వినియోగదారుల భద్రత, నాణ్యతా ప్రమాణాల హామీ వంటి ఉమ్మడి అంశాలతో ముడిపడి ఉన్నాయని ప్రభుత్వం వివరించింది. ఈ కొత్త ఏకీకృత వ్యవస్థ కింద డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ అండ్ ప్రాసిక్యూషన్, లేబొరేటరీ, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పనిచేస్తాయి. అయితే, ఆహార భద్రత, ఔషధ నియంత్రణ చట్టాల ప్రకారం సంబంధిత అధికారుల చట్టబద్ధమైన అధికారాలు యథాతథంగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ తరహా ఏకీకృత విధానం ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్నట్లు తెలిపింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నియంత్రణ వ్యవస్థలను ఆధునికీకరించేందుకు, ప్రస్తుతం ఉన్న యంత్రాంగాలను సమీక్షించేందుకు ఒక రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వ్యవస్థాగత ఆధునికీకరణ, సర్వీస్ రూల్స్ సమన్వయం, క్షేత్రస్థాయి యూనిట్లు, ప్రయోగశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ఈ కమిటీ సమగ్ర అధ్యయనం చేసి, జాతీయ, అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా ఒక పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థను రూపొందించేందుకు సూచనలు చేస్తుంది.

## చేతబడుల కలకలం క్షుద్ర రాజకీయాలపై రేవంత్ రెడ్డి సంచలన హెచ్చరికలు.!

రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది. ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన వేదికలపై ఇప్పుడు 'చేతబడులు', 'క్షుద్ర పూజలు' అనే అంశాలు ప్రధానాంశంగా మారాయి. పదేళ్లు అధికారంలో ఉండి, పాతికేళ్లు తెలంగాణలో రాజకీయం చేసిన బీఆర్ఎస్ నేతలు, ప్రభుత్వంపై, ప్రజలపై పొరుగు రాష్ట్రాలకు వెళ్లి అఘోరాలతో క్షుద్ర పూజలు చేయిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కూకట్‌పల్లిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. "బుద్ధి సరిగ్గా లేకపోతే చేసే క్షుద్ర పూజలే తిరగబడతాయి. అదే జరిగితే మిమ్మల్ని మీ ఫామ్‌హౌస్‌ల నుంచి బయటకు రాకుండా అష్ట దిగ్బంధనం చేస్తాయి" అని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, కానీ మూఢనమ్మకాలను, క్షుద్ర రాజకీయాలను పీఠమెక్కించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ కౌంటర్.. పరువు నష్టం దావా**

ముఖ్యమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అబద్ధాలను పదే పదే ప్రచారం చేస్తున్నారని, ఆధారాలు లేకుండా చేసే ఆరోపణలను సహించేది లేదని ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తన ఆరోపణలను నిరూపించుకోవాలని, లేనిపక్షంలో పరువు నష్టం దావాతో కోర్టుకు ఈడుస్తామని హరీశ్ రావు హెచ్చరించారు.

**రాజకీయాల్లో కొత్త చర్చ:**

ప్రస్తుతం రాష్ట్రంలో ఈ ఆరోపణల పర్వం హాట్ టాపిక్‌గా మారింది. ప్రజా సమస్యలను పక్కనబెట్టి మూఢనమ్మకాలతో మైండ్ గేమ్ ఆడటం సమాజానికి ప్రమాదకరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల వేళ ఈ అంశం కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీల మధ్య మరింత గందరగోళానికి, మాటల యుద్ధానికి దారితీస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టే క్రమంలోనే ఈ క్షుద్ర పూజల అంశాన్ని తెరపైకి తెచ్చిందా? లేక నిజంగానే ప్రతిపక్షాలు ఇటువంటి పనులకు పాల్పడుతున్నాయా? అన్నది ఇప్పుడు సామాన్యుల నుంచి రాజకీయ వర్గాల వరకు ప్రధాన చర్చనీయాంశమైంది.

## బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ కుమార్తె జనని-సూర్యతేజ వివాహ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా హాజరయ్యారు. వేడుకలో బండ్ల గణేశ్ కుటుంబసభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి సందడి చేశారు. వారంతా నూతన దంపతులను అభినందించి, ఆశీర్వదించారు. ప్రముఖుల రాకతో వివాహ ప్రాంగణం కోలాహలంగా మారింది. బండ్ల గణేశ్ ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తూ కనిపించారు.

## ట్రంప్‌ను 'ఫుడ్ ట్రక్'తో పోల్చిన ఇరాన్..

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిని మూసివేస్తామన్న తమ హెచ్చరికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఇరాన్ తీవ్రస్థాయిలో బదులిచ్చింది. ట్రంప్‌ను ఒక 'ఫుడ్ ట్రక్'తో పోలుస్తూ ఎద్దేవా చేయడమే కాకుండా, ముందు ఆయన తన సొంత భద్రత గురించి ఆలోచించుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. ట్రంప్ విదేశాంగ విధానాలు, హెచ్చరికలు స్థిరంగా ఉండవని, రోడ్డు పక్కన ఉండే ఫుడ్ ట్రక్కులు తమ మెనూను, ప్రదేశాన్ని మార్చినట్లుగానే ఆయన తీరు కూడా ఉంటుందని ఇరాన్ దౌత్య వర్గాలు విమర్శించాయి. స్థిరమైన దౌత్యనీతి లేని నాయకుడిగా అభివర్ణించేందుకే ఈ 'ఫుడ్ ట్రక్' పదాన్ని ప్రయోగించినట్లు అంతర్జాతీయ మీడియా విశ్లేషిస్తోంది. అంతేకాకుండా, అమెరికాలో ట్రంప్ ఎదుర్కొంటున్న రాజకీయ, న్యాయపరమైన సవాళ్లను ప్రస్తావిస్తూ, ఇరాన్‌కు సలహాలిచ్చే ముందు తన భద్రత గురించి చూసుకోవాలని టెహ్రాన్ హితవు పలికింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలిపే హార్మూజ్ జలసంధి ప్రపంచ వాణిజ్యానికి అత్యంత వ్యూహాత్మకమైనది. ప్రపంచ సముద్ర చమురు రవాణాలో 20 శాతానికి పైగా, అంటే రోజుకు సుమారు 21 మిలియన్ బ్యారెళ్ల చమురు ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. తమపై పాశ్చాత్య దేశాలు విధించే ఆంక్షలకు ప్రతిగా ఈ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ తరచూ హెచ్చరిస్తుండగా, అక్కడ నౌకల స్వేచ్ఛా రవాణాకు ఆటంకం కలిగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని అమెరికా స్పష్టం చేస్తూ వస్తోంది.

## వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర!

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తూ వచ్చే వారం నుంచి వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. మరోవైపు ప్రభుత్వ శాఖల్లో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ రెండు కీలక ప్రకటనలతో ఉద్యోగార్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీజీపీఎస్సీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఛైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడారు. నియామక ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. చిన్న పొరపాటు జరిగినా వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని, అందుకే ప్రతి దశలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రశ్నాపత్రాల రూపకల్పన నుంచి మూల్యాంకనం వరకు అన్ని ప్రక్రియల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పొరపాట్లకు తావులేని వ్యవస్థను రూపొందిస్తున్నట్లు వివరించారు.

## ఏపీ మోడల్ స్కూళ్లలో టి.జి.టి తెలుగు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టు భర్తీ కొరకు దరఖాస్తుల ఆహ్వానం.



**బేతంచెర్ల ఆగస్టు 16( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం గొరుమాను కొండగ్రామ పరిధిలోని ఎ.పి మోడల్ స్కూల్ నందు ఖాళీగా ఉన్న ఒక్క తెలుగు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టును తాత్కాలిక ప్రాతి పదికన భర్తీ చేయనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టి.మరియదాస్ తెలిపారు. డెమో మరియు ఇంటర్వ్యూ ఆధారంగా భర్తీ చేయడం జరుగ సంబంధిత సబ్జెక్టు లో డిగ్రీ, లేదా పీజీ,బీఈడి మరియు టెట్ పూర్తి చేసి ఉండవలెను.అర్హత కలిగిన అభ్యర్థులను ఇంటర్వ్యూ మరియు డెమో క్లాస్ ద్వారా మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి ప్రతి పీరియడ్‌కు 250 రూపాయలు నెలకు గరిష్ఠంగా 12 వేల రూపాయలు వరకు గౌరవ వేతనం చెల్లిస్తారు అని ఆదివారం నాడు తెలియ జేశారు.ఆసక్తి కలిగిన,అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ: 18-08-2026 లోపు, సంబంధిత ఎపి.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి అని ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పిజిఆర్ఎస్ సేవలపై పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప బ్యూరో చీఫ్, ఆగస్టు 16 నంది పత్రిక:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ. ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదేశాల్లో చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చన్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ ష్ట్రజూం://జూస్త్రతీం.ఖజూ.న్రశీజ.అఅ/ఎశీవవ/ు=+తీఅవఝఅఎవ ఖీవవఎఝఎఎ కు చేరుతుందని అన్నారు. అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

## నేడు సోమవారం నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## బేతంచెర్ల పి ఎస్ లో రౌడీ షీటర్లకు సిఐ కౌన్సిలింగ్.



**బేతంచెర్ల ఆగస్టు 16 ( నందిపత్రిక ).** ఆదివారం నాడు బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో బేతంచెర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రౌడీ షీటర్లకు గట్టి వార్ణింగ్ ఇచ్చారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా,అల్లర్లు సృష్టించినా చట్ట పరంగా కఠిన చర్యలు చేపడతానని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.సమాజం ఎంతో మారుతున్నది.మీరు కూడా నేర ప్రవర్తిని వదలి, జన జీవన స్రవంతిలోకి రావడానికి మార్పు తెచ్చుకొని, సమాజంలో బంధు మిత్రులతో, భార్యా పిల్లలతో మంచిగా జీవన ప్రయాణం సాగించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ బాబు,ఎస్ ఐ లు, ఎ ఎస్ ఐ లు పోలీసులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ సురక్షిత చైతన్య రథం.



**బేతంచర్ల ఆగస్టు 16 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామంలో ఏపీ సాక్స్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దిశ ఎల్ఈడి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్ , సుఖ వ్యాధుల లపై అవగాహన కార్యక్రమంలో జోనల్ సూపర్వైజర్ ఎస్. మీరామ్ రెడ్డి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత కు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల,హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు ,హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు,పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు.ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందు బాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా,హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్నఎఆర్టి కేంద్రాలు, లింక్ ఎఆర్టి కేంద్రాల ద్వారా ఉచితంగా ఎఆర్టి మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియచేసారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం - 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు. హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు. కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గ్రామాల్లో అవగహన సదస్సులు మరియు సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో,ఎస్. జగదీశ్వర్ రెడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు ఆశ వర్కర్స్ ఎస్ పుల్లమ్మ సి మహేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## చనిపోయిన ఇద్రూస్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మిత్ర బృందం.



**బేతంచెర్ల ఆగస్టు 16 ( నందిపత్రిక** 1994--95 బ్యాచ్ కు చెందిన,శేషారెడ్డి హై స్కూల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులు, స్నేహి తులందరూ కలిసి ఆదివారం నాడు హార్ట్ స్ట్రోక్ తో చనిపోయిన పాలిష్ కట్టర్ ఇద్రూస్ కుమార్తె వివాహము సందర్భంగా, స్నేహితులందరరూ కలిసి,చనిపోయిన ఇద్రూస్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 1లక్ష 5 వందలు (1,00500/-)రూపాయలు ఇద్రూస్ భార్య,పిల్లలకు అందజేయడం జరిగింది.ఇద్రూస్ వృత్తిరీత్యా పాలిష్ కట్టర్ గా జీవనం సాగిస్తూ ఆరు నెలల కిందట కర్ణాటకలో హార్ట్ స్ట్రోక్ తో చనిపోవడం జరిగింది.అతని కుమార్తె వివాహం నిశ్చయమైందని తెలిసి,ఆయన మిత్ర బృందం సమావేశమై వారికి 1,00500/- రూపాయలు ఆర్థిక సాయం మా పూర్వ విద్యార్థులు ,విద్యార్థినీలు నిర్ణయించుకొని,ఆదివారంఇద్రూస్ కూతురు వివాహ వేడుకల కార్యక్రమం లో 1,00,500 రూపాయలు అందజేయడం జరిగింది.

# జాతికి స్ఫూర్తి.. సర్దార్ డా. గౌతు లచ్చన్న..!



### జిల్లా రెవిన్యూ అధికారి కె. మల్లికార్జునుడు

**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 16 నంది పత్రిక :** అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుడు.. సర్దార్ డా. గౌతు లచ్చన్న జాతికి స్ఫూర్తిదాయకం అని డిఆర్వో కె. మల్లికార్జునుడు కొనియాడారు. ఆదివారం కడప కలెక్టర్ లోని పిజిఆర్ఎస్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, డిఆర్వో కె. మల్లికార్జునుడు అధ్యక్షతన సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ... సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సర్దార్ డా. గౌతు లచ్చన్న చేసిన కృషి రాష్ట్రానికే కాకుండా యావత్ భారతావనికే స్ఫూర్తిదాయకం అని చెప్పవచ్చన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన త్యాగం, పోరాట పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు అయిన సర్దార్ డా. గౌతు లచ్చన్న 1909 సంవత్సరంలో ఆగష్టు 16న శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు ఎనిమిదో సంతానంగా జన్మించారన్నారు. ఆయన తన చిన్న వయస్సులోనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మరియు ఇతర ప్రధాన పోరాటాలలో పాల్గొన్నారన్నారు. బెర్హంపూర్ మరియు రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో సహా అనేక శిక్షలను ఆయన అనుభవించారన్నారు. దూరదృష్టి, దృఢమైన గాంధేయవాది అయిన గౌతు లచ్చన్న అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు సలిపారన్నారు. హరిజన సేవాసంఘాన్ని స్థాపించి, హరిజనుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశారన్నారు. రైతు రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి... 1940లో పలాసలో చారిత్రాత్మక అఖిల భారత కిసాన్ సభను నిర్వహించారన్నారు. మందస తిరుగుబాటు సమయంలో అతను రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలిచి.. రైతుల హక్కులను కాపాడటానికి అజ్ఞాతంలోకి వెళ్లి తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయులన్నారు. స్వాతంత్ర్యానంతరం కార్మిక, వెనుకబడిన తరగతుల కోసం బలమైన వాణిని వినిపించి.. ఎమ్మెల్యే, ఎంపీగా కూడా పనిచేశారన్నారు. అంతేకాకుండా.. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (× ఐ ఎన్ టి యు) ఆంధ్రా యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షుడుగా పనిచేసి.. గణనీయమైన కార్మిక ఆందోళనలకు నాయకత్వం వహించారన్నారు. 1948లో మొట్టమొదటి ఆంధ్రా వెనుకబడిన తరగతుల సదస్సుకు అధ్యక్షత వహించారన్నారు. 1957లో ఓబీసీ జాబితాను హైకోర్టు కొట్టివేసినప్పుడు, దాని పునరుద్ధరణ కోసం అతను రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భారీ ఆందోళనకు నాయకత్వం వహించారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నాయకత్వంలో దీనిని పునరుద్ధరించారన్నారు. ఆయన సరళత, దేశభక్తి మరియు సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, జీవితకాల నిబద్ధత వంటి గుణాలను.. మన సమాజం వారసత్వంగా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 98 సంవత్సరాల వయసులో 2006 ఏప్రిల్ 19న విశాఖపట్నంలో ఆయన తుది శ్వాస విడిచారన్నారు.

ఆయన వెనుకబడిన, అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి చేసిన కృషికి.. యావత్ ఆంధ్ర రాష్ట్రం కృతజ్ఞతా భావం చూపాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని ప్రభుత్వ పండుగగా ప్రకటించడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా.. డిఆర్వో, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించగా.. పలువురు వక్తలు లచ్చన్న జీవితంలో జరిగిన విశేషాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి కృష్ణ, స్టెప్ సీఈవో ప్రసాద్, బీసీ జాతీయ మహాసభ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, జిల్లా గౌడ సంఘం గౌరవాధ్యక్షులు రామమూర్తి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, పూలే విగ్రహ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు టీవీ రమణ, జిల్లా బీసీ సంక్షేమ సంఘం నగర కమిటీ అధ్యక్షులు హరికుమార్, వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షులు రామచంద్ర, ఆర్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం అధ్యక్షులు వోగ్లేష్ యాదవ్, పీడీయూ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు అంకన్న, పర్యాటక అభివృద్ధి కమిటీ సలహా సభ్యులు వెంకటేశ్వర ఆచారి, హెచ్డబ్ల్యూఓఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జయప్రసాదరాజు, పలువురు సంక్షేమ శాఖల అధికారులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులు చేసుకోండి.



**కొత్తపల్లి - నంది పత్రిక :** విద్యాశాఖలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల తాత్కాలిక ప్రాతిపదికన నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కరణం నాగరాజు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనకు అవసరమైన అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. అందుకు అర్హులైన అభ్యర్థులు విద్యా అర్హతల జిరాక్స్ కాపీలతో, ధరఖాస్తు ఫారమ్ను నింపి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని చెప్పారు. 16 వతేదీ నుండి 20 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని వెల్లడించారు. ఎంపికైన ఎస్టలకు రూ.10 వేలు, స్కూల్ అసిస్టెంట్లకు రూ. 12,500 గౌరవేతనము చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. మండలంలో మొత్తం 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. మండలంలో ఎంపీపీఎస్ ఎర్రమఠం 2, ఎంపీపీఎస్ ముసలిమడగు 2, ఎంపీపీఎస్ పి.గుమ్మడాపురం 1. ఎంపీపీఎస్(స్పెషల్) సింగరాజుపల్లె 2, ఎంపీపీఎస్ శివపురం 1, గవర్నమెంట్ డీఎన్ పీఎస్ గువ్వలకుంట్ల 1, ఎంపీపీఎస్(ఎం) కొత్తపల్లి 1, జెడ్పీహెచ్ఎస్ గోకవరం 1, ఎంపీపీఎస్ నాగంపల్లి 1. ఎంపియూపీఎస్ కొక్కెరంచ 4, ఎంపీపీఎస్ ఎదురుపాడు 2, ఎంపీపీఎస్ (మెయిన్) దుద్యాల 1, జెడ్పీహెచ్ఎస్ గువ్వలకుంట్ల 1 ఖాళీలు ఉన్నాయని అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

## తాగునీటి పైప్‌లైన్ లీకేజీ.. కలుషిత నీటితో అనారోగ్యం పాలువుతున్న 2వ వార్డు ప్రజలు!

### ఆరు నెలలుగా నరకం చూస్తున్నా పట్టించుకోని అధికారులు

### వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన బాటపడతామని ప్రజల హెచ్చరిక





**నందిపత్రిక -ప్యాపిలి** ప్యాపిలి పట్టణంలోని 2వ వార్డులో గత ఆరు నెలలుగా తాగునీటి పైప్‌లైన్ తీవ్రంగా లీక్ అవుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ పగిలిపోవడంతో ఆ రంధ్రాల గుండా మురుగునీరు, కలుషిత నీరు లీక్ అవుతున్న తాగునీటిలో కలసిపోతున్నాయి. ఈ కలుషిత నీటినే తాగాల్సి రావడంతో వార్డులోని ప్రజలు, చిన్నపిల్లలు, వృద్ధులు తరచూ వాంతులు, విరోచనాలు, ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. గత 6 నెలలుగా ఈ సమస్యపై పంచాయతీ ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. అధికారులు కేవలం సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప,లీకేజీని అరికట్టేందుకు ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టడం లేదు."

**2వ వార్డు నివాసితులు** ఆరు నెలలుగా మంచినీరు వృథాగా పోవడంతో పాటు మురుగునీరు కలసి రోగాల బారిన పడుతున్నామని వార్డు ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 2వ వార్డులో పగిలిన తాగునీటి పైప్‌లైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్లక్ష్యం వీడి సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే వార్డు ప్రజలందరినీ సమీకరించి అధికారుల వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతలిమచ్చలేని నాయకుడు

### ప్యాపిలిలో ఘనంగా శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి 106వ జయంతి వేడుకలు..... టీడీపీ నాయకులు

**నందిపత్రిక - ప్యాపిలి:** ప్రజల గుండెల్లో కిరస్థాయిగా నిలిచిన మహానేత మచ్చ లేని నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నాయకులు కోట్ల విజయభాస్కర్ రెడ్డి అని అన్నారు. 106వ జయంతి వేడుకలను ప్యాపిలి పట్టణంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కోట్ల కుటుంబ అభిమానులు వేడుకలను పండగ వాతావరణంలో జరుపుకున్నారు.పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వారు మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన అందించిన సమర్థవంతమైన పాలన, రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి చేసిన సేవలు ఎప్పటికీ మరవరానివని పేర్కొన్నారు. శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విగ్రహానికి నివాళులర్పిస్తూ నాయకులు, అభిమానులు చేసిన జై కోట్ల జై జై కోట్ల నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో రాంమోహన్, నాగేంద్ర, చల్లా వీరా, దీపు, ప్రిన్సిపాల్ మధు, రమేష్, వెంకటేష్, బర్మా శ్రీధర్, ఎస్కే వలి, అక్బర్, ప్రతాప్ రెడ్డి, డిష్ శ్రీను, పుల్లయ్య, సుధాకర్, రాజు, బాలకృష్ణ, పరమేష్, సుంకన్న పాల్గొన్నారు.





## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 16(నంది పత్రిక):-** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ నెల 17వ తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్)" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా కార్యక్రమంలో సమర్పించవచ్చని, అలాగే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** మండల పరిధిలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రభుత్వం అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను మంజూరు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈవోలు) ఆర్. ఈశ్వరమ్మ, కె. వినోద్ కుమార్ తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించాలని వారు సూచించారు.

ఉన్నత పాఠశాలల్లో ఖాళీల వివరాలు (స్కూల్ అసిస్టెంట్):

జెడ్పీహెచ్ఎస్ ఆర్.కొంతలపాడు: సోషల్ - 1
జెడ్పీహెచ్ఎస్ ఉల్చాల: సోషల్ - 1, హిందీ - 1
జెడ్పీహెచ్ఎస్ నిడ్జూరు: ఇంగ్లీష్ - 1
జెడ్పీహెచ్ఎస్ (ఉర్దూ) పంచలింగాల: ఉర్దూ - 1
జెడ్పీహెచ్ఎస్ ఈ.తాండ్రపాడు: సోషల్ - 1
జెడ్పీహెచ్ఎస్ దినదేవరపాడు: తెలుగు - 1
జెడ్పీహెచ్ఎస్ గార్గేయపురం: జీవశాస్త్రం - 1, సోషల్ - 1, తెలుగు - 1

ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఖాళీలు (ఎస్జీటీ):

ఎంపీపీఎస్ స్పెషల్ సుంకేసుల: ఎస్జీటీ - 1
ఎంపీపీఎస్ జి.సింగవరం: ఎస్జీటీ - 1
ఎంపీపీఎస్ ఎస్సీ నిడ్జూరు: ఎస్జీటీ - 1
ఎంపీపీఎస్ ఎస్సీ పంచలింగాల: ఎస్జీటీ - 1
ఎంపీయూపీఎస్ పసుపుల: ఉర్దూ - 1

అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు పత్రాలను అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో జతచేసి ఎంఈవో కార్యాలయంలో అందజేయాలని అధికారులు స్పష్టం చేశారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండండి : ఏఎస్ఐ ఖాదర్ బాషా.



**నందికొట్కూరు ఆగష్టు 16(నంది పత్రిక )** నందికొట్కూరు పట్టణంలోని డిసి బాలుర సంక్షేమ హాస్టల్ నందు ఆదివారం జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఆదేశాల మేరకు నందికొట్కూరు సర్కిల్ శక్తి టీం ఏఎస్ఐ ఖాదర్బాషా ఆధ్వర్యంలో హాస్టల్ వార్డెన్ మహేశ్వరుడు అధ్యక్షతన విద్యార్థులకు పోలీస్ రక్షణ చట్టాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్ నివారణ, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో శక్తి యాప్ నెం 7993485111 వినియోగం వాటి ఉపయోగాలపై, ఎమర్జెన్సీ నంబర్స్ 112,100, ఫోక్సో చట్టం, డ్రగ్స్ వినియోగం పట్ల జరిగే అనర్థాలపై ఏఎస్ఐ ఖాదర్ భాషా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు అమ్మాయిల పట్ల మర్యాదగా నేర్చుకోవాలని అమర్యాదగా ప్రవర్తించినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారికి సూచించారు. అదేవిధంగా నేటి సమాజంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, మొబైల్ ఫోన్ నందు వచ్చే అనవసరమైన లింకులను ఓపెన్ చేసి ఓటిపిలు చెప్పరాదని, అలాంటి మోసాలకు గురైన వారు 1930 బెయిల్ నెంబర్ కు ఫోన్ చేసి పోలీస్ సేవలను పొందవచ్చునని తెలిపారు. మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోకూడదని సమాచారం చదువుకున్న విద్యార్థులుగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం కానిస్టేబుల్ రసూల్ మరియు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం: మంత్రి టీజీ భరత్

### గౌరీ గోపాల్ ఆస్పత్రిలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం





**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలన్నదే తమ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలులోని గౌరీ గోపాల్ ఆస్పత్రిలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి నెలా 16వ తేదీన నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఆదివారం స్థానిక గౌరీ గోపాల్ ఆస్పత్రిలో ఘనంగా జరిగింది. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 127 మంది రోగులు శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికి సుమారు రూ. 6,000 విలువైన అత్యాధునిక వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రక్త పరీక్షలు, ఆర్బీఎస్, ఈసీజీ, 2డీ ఎకో, టీఎంటీ, అల్ట్రాసౌండ్ స్కాన్/ఖఖదీ, ఛాతీ ఎక్స్‌రేలతో పాటు చిన్నపిల్లల వైద్యులు, గుండె సంబంధిత నిపుణులు, కంటి మరియు దంత వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య సేవలు అందించారు. వైద్య పరీక్షల్లో 6 మందికి గుండె సంబంధిత సమస్యలు, 9 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రజలలోని ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, వారికి సకాలంలో మెరుగైన చికిత్స అందించాలనే సంకల్పంతోనే ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యాధులను ముందే గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చని, గతంలో నిర్వహించిన క్యాంపుల ద్వారా ఎంతోమందికి ముందస్తుగా వ్యాధులు గుర్తించి తగిన వైద్యం అందించామని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## మండల విద్యాశాఖ కార్యాలయ మెసెంజర్‌కు విశిష్ట సేవా పురస్కారం



**మద్రిపాడు ఆగస్టు 16నంది పత్రిక :** మద్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయ మెసెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న కన్నెమరకల శ్రీనివాసులు సేవలను గుర్తిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవా పురస్కారం లభించింది. శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీ రావు,సమగ్ర శిక్ష ఏపీసీ వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా శ్రీనివాసులు విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. శ్రీనివాసులు గత కొన్ని సంవత్సరాలుగా మద్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో మెసెంజర్‌గా అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఆయన విధి నిర్వహణలో చూపిన నిబద్ధత,బాధ్యతాయుతమైన సేవలను గుర్తించిన అధికారులు ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి,కార్యాలయ సిబ్బంది,సహోద్యోగులు,సి.ఆర్.ఎం.టి లు,మండలంలోని ఉపాధ్యాయులు శ్రీనివాసులను అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో సేవలందించి మరిన్ని ప్రశంసలు,పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## సంప్రదాయాలు.. ఆచారాలను కాపాడుకోవడమే మన సంస్కృతికి నిజమైన గౌరవం : గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు.

### నాగుల చవితి వేడుకలు నూతన దంపతులు ప్రత్యేక పూజలు.



**నందికొట్కూరు ఆగష్టు 16( నంది పత్రిక)** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌడేశ్వరి ఆలయము లో వాల్మీకి బోయ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివాహ అనంతరం వచ్చే తొలి నాగుల చవితి నూతన దంపతులకు ఎంతో ప్రత్యేకమైనదిగా, ప్రజలు భావిస్తారని, ఆ క్రమంలోనే తమ వివాహానికి సంబంధించిన నూతన వస్త్రాలను ధరించి నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇలాంటి సాంప్రదాయం సౌభాగ్యం, శాంతి, సంతాన అభివృద్ధి, ఆరోగ్యం ప్రార్థించిన భక్తులు ఆ దేవత ఆశీస్సులు పొందుతారని ఇలాంటి మన సంప్రదాయాలు ఆచారాలు పాటించడం మన నైతిక బాధ్యతని అవి మన సంస్కృతిని కాపాడుతాయని ఆయన చెప్పారు. పట్టణంలోనే భక్తాధి ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నాగదేవతకు ప్రత్యేక నైవేద్యాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## కొప్పుల ప్రసాద్‌కు "అక్షర శ్రీ" విశిష్ట గౌరవ సత్కారం



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 16 . (నంది పత్రిక ):**సమాజహితానికి, సాహిత్యానికి, సాంస్కృతిక రంగానికి అమూల్యమైన సేవలు అందిస్తున్న నంద్యాలకు చెందిన ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ కు జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అయిన "విశ్వ సాహితీ కళావేదిక" ఆధ్వర్యంలో "అక్షర శ్రీ" విశిష్ట గౌరవ సత్కారాన్ని అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెంలో విశ్వ సాహితీ కళావేదిక ప్రథమ వార్షికోత్సవం (2026) సందర్భంగా నిర్వహించిన "విశ్వ సాహితీ అక్షర మహోత్సవం"లో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అక్షరాన్ని ఆరాధిస్తూ, ప్రతిభను ప్రోత్సహిస్తూ, సంస్కృతిని సంరక్షిస్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న మహనీయులను గుర్తించి ఈ గౌరవాన్ని అందించినట్లు సంస్థ ఛైర్మన్ కె. రామావతి తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి, భాషాభివృద్ధికి తాను చేస్తున్న సేవలను గుర్తించి "అక్షర శ్రీ" పురస్కారంతో సత్కరించిన విశ్వ సాహితీ కళావేదిక నిర్వాహకులకు, ఛైర్మన్ కె. రామావతి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రచయిత కొప్పుల ప్రసాద్‌ను న్యూక్లియస్ కళాశాలల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, తెలుగు పండితులు అన్నెం శ్రీనివాస రెడ్డి, కవి నరేంద్ర, నీలం వేంకటేశ్వర్లు, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు, అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ లతో పాటు పలువురు కవులు, నంద్యాల పట్టణ ప్రముఖులు, సాహితీవేత్తలు మరియు మిత్రులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## నగరంలో పారిశుద్యం మొదటి ప్రాధాన్యతగా పనులు చేయండి.

### విధులను చిత్తశుద్ధితో నిర్వహించండి.
### కమిషనర్ ఎం.జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 16 నంది పత్రిక** నగరంలో పారిశుద్ధ్య పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరింత మెరుగ్గా పనులు చేపట్టాలని, ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధి తో విధులు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సిబ్బందికి సూచించారు. ఆదివారం ఉదయం నగరంలోని న్యూ మారుతి నగర్, రాయల్ నగర్, వైకుంఠపురం, మహిళా విశ్వావిద్యాలయం, ఎల్.ఎస్.నగర్, బాలాజీ కాలనీ, మహతి ఆడిటోరియం తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. న్యూ బాలాజీ కాలనీలోని చెత్త తరలింపు కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను పరిశీలించారు. ఎన్ని వాహనాలు వస్తున్నాయి, ఎంత చెత్త తరలిస్తున్నారు వంటి వివరాలు పక్కాగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని చెత్త కుప్పలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. కాలువల్లో చెత్త లేకుండా చూడాలని, డివైడర్ల మధ్య, కూడళ్ళలో ఎండిన మొక్కలు, చెత్త తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. విధులను దైవంగా భావించి చిత్తశుద్ధితో పని చేయాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచాలని, అధికారులు, సిబ్బంది, ప్రజల వాహనాలను ఒక క్రమపద్ధతిలో ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మేనేజర్ హాసీమ్, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.



## కానాల సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో వైభవంగా నాగులచవితి వేడుకలు.

### పోటెత్తిన భక్తజనం, పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 16 . (నంది పత్రిక ):**నంద్యాల మండలం కానాల గ్రామంలో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు నంద్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో వెలసిన నాగేంద్రస్వామి పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి, చలిమిడి, వడపప్పు, నైవేద్యాలను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. సుబ్రహ్మణ్య స్వామివారి దివ్య దర్శనం చేసుకున్న తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా స్వామివారిని వేడుకున్నారు.

## కల్లూరు మండలంలో 12 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### - ఆగస్టు 21 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం
### - మండల విద్యాశాఖ అధికారి (వీజూ) వెల్లడి

**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను తాత్కాలిక ప్రాతిపదికన (01.09.2026 నుండి 30.04.2027 వరకు) పనిచేయుటకు 12 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి (వీజూ) ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 12 పోస్టుల్లో 3 ఎస్జీటీ (ా+u-తెలుగు), 9 స్కూల్ అసిస్టెంట్ (ాూ) పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

**పాఠశాలల వారీగా ఖాళీల వివరాలు:**

ఎంపీపీఎస్ ఏ.గోకులపాడు: ఎస్జీటీ (తెలుగు) 1
ఎంపీపీఎస్ పూసలూరు: ఎస్జీటీ (తెలుగు) 2
జెడ్పీహెచ్ఎస్ కల్లూరు: ఎస్ఏ ఫిజికల్ సైన్స్ (తెలుగు) 1, ఎస్ఏ సోషల్ (తెలుగు) 1, ఎస్ఏ లాంగ్వేజెస్ (ఇంగ్లీష్) 1
జెడ్పీహెచ్ఎస్ ముజఫర్ నగర్: ఎస్ఏ లాంగ్వేజెస్ (ఇంగ్లీష్) 1
**జెడ్పీహెచ్ఎస్ పర్ల:** ఎస్ఏ సోషల్ (తెలుగు) 1
జెడ్పీహెచ్ఎస్ ఏ.గోకులపాడు: ఎస్ఏ బయో సైన్స్ (తెలుగు) 1
జెడ్పీహెచ్ఎస్ షరీన్ నగర్: ఎస్ఏ లాంగ్వేజెస్ (ఇంగ్లీష్) 1
జెడ్పీహెచ్ఎస్ ఉలిందకొండ: ఎస్ఏ లాంగ్వేజెస్ (ఇంగ్లీష్) 1
జెడ్పీహెచ్ఎస్ (యు) ఐజీబీసీ కాలనీ: ఎస్ఏ లాంగ్వేజెస్ (ఇంగ్లీష్) 1

**వేతనం & నిబంధనలు:**

ఎంపికైన ఎస్జీటీలకు నెలకు రూ.10,000/-, స్కూల్ అసిస్టెంట్లకు రూ.12,500/- గౌరవ వేతనం చెల్లించబడుతుంది. సంబంధిత గ్రామం లేదా మండల స్థానిక అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. స్థానికులు లభించని పక్షంలో ఇతర మండలాల అభ్యర్థులను పరిగణనలోకి తీసుకుంటారు. టెట్ (ంజు) అర్హత కలిగిన అభ్యర్థులు అందుబాటులో లేకపోతే, నిర్దేశిత అకడమిక్ మరియు ప్రొఫెషనల్ అర్హతలు ఉన్నవారికి అవకాశం కల్పిస్తారు.

**దరఖాస్తు గడువు:** ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 16, 2026 నుండి ఆగస్టు 21, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సూచించారు.



# సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి అత్యాధునిక అంబులెన్స్ ప్రారంభం

**సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి లో విజయవంతంగా ముగిసిన మూడు రోజుల నవజాత శిశువులు, చిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరం.**

**నవజాత శిశువుల కోసం, చిన్నపిల్లల అత్యవసర చికిత్స కోసం అత్యాధునిక వసతులతో అంబులెన్స్ ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు**





**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 16 . (నంది పత్రిక ):**నంద్యాల పద్మావతి నగర్ లో స్టేడియం దగ్గరలో ఉన్న సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి లో దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రారంభించిన మూడు రోజుల నవజాత శిశువులు, చిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరం ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్ లు 200 మంది శిశువులను, చిన్న పిల్లలను పరీక్షించి ఒక్కొక్కరికి 2500 రూపాయలు విలువచేసే శిశువుల వినికిడి పరీక్షలు, పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల స్క్రీనింగ్ ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో నవజాత శిశువులు,చిన్నపిల్లల కోసం అత్యవసర చికిత్స అందించే అత్యాధునిక అంబులెన్స్ ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు ప్రారంభించారు. అంబులెన్స్ లో ట్రాన్స్ పోర్ట్ వెంటిలేటర్ ను నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్ లు మాట్లాడుతూ ప్రసవం తర్వాత ఆసుపత్రుల నుండి చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకువచ్చే సమయంలో చికిత్స అందిస్తూ తీసుకురావడానికి, దారిలో సమస్యలు వస్తే అవసరమైతే వెంటిలేటర్ అమర్చడానికి అనుగుణంగా అంబులెన్స్ ని రూపొందించామని, ఈ అంబులెన్స్ ద్వారా నంద్యాల జిల్లాలో అన్ని ప్రాంతాల నుండి తీసుకువచ్చే విధంగా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్, ఆస్పత్రి డైరెక్టర్లు నాగ కుమార్, సుధాకర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# డెత్ పెనాల్టీ లఘు చిత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి టిజీ భరత్.



**నందికొట్కూరు ఆగస్టు 16( నంది పత్రిక)** నందికొట్కూరు పట్టణానికి చెందిన డాన్స్ మాస్టర్ డైరెక్టర్ మాలిక్ తన లఘు చిత్ర యూనిట్ తో కలిసి ఆదివారం కర్నూల్ పట్టణంలో మదకద్రవ్యాల పట్ల యువత ఆకర్షణ అయితే చట్టం తీసుకునే చర్యలు జరిగే పర్యవసనాలు తో చిత్రీకరించిన "డెత్ వారెంట్" షార్ట్ ఫిలింను పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం మంత్రి టిజీ భరత్ మాట్లాడుతూ నేటి సమాజంలో మత్తు పదార్థాలకు బానిసలు కావడం, జరిగే అనార్థాలు, చట్టపరమైన శిక్షలు పై యువత భవిష్యత్తు కోసం తీసిన షార్ట్ ఫిలిం అభినందనీయమని డైరెక్టర్ మాలిక్ భాషను టీం సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో మూతపడిన పాఠశాల ను పునః ప్రారంబించాలని ఎమ్మెల్యే జయసూర్య కు వినతి పత్రం అందజేత.



**నందికొట్కూరు ఆగష్టు 16(నంది పత్రిక )** మండలంలోని కోనేటమ్మపల్లె గ్రామ ఎస్సీ కాలనీలో మూతపడిన పాఠశాలను వెంటనే పునఃప్రారంభించాలని మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, సంఘ పెద్దలు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆదివారం ఎమ్మెల్యే గిత్త జయసూర్యను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఎస్సీ కాలనీకి చెందిన చిన్నారులు ప్రస్తుతం పాఠశాలకు వెళ్లేందుకు ప్రతిరోజూ సుమారు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. చిన్న వయసు విద్యార్థులు ఇంత దూరం ప్రయాణించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మార్గమధ్యంలో వీధి కుక్కలు వెంబడిస్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో విద్యార్థులు వర్షంలో తడుచుకుంటూ పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని, రహదారులు అధ్వానంగా మారడంతో వారి ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎస్సీ కాలనీలోని పాఠశాలను వెంటనే తెరిపించాలని ఎమ్మెల్యేను కోరారు. సమస్యను పరిశీలించి పాఠశాల పునఃప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గిత్త జయసూర్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ



**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలోని గోకవరం గ్రామంలో గుణంపల్లి నారాయణమ్మ వైద్యశాల నందు ఆదివారం నంద్యాల స్వామి నేత్రాలయ, స్కీన్కేర్ సెంటర్ సూపరెండెంట్ డాక్టర్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై నెల 5 వతేదిన గోకవరం గ్రామంలో ఉచిత కంటివైద్యశిభిరం నిర్వహించి అందులో కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో 100 మందికి కంటి అద్దాలు అవసరమవ్వగా, 22 మందికి కంటి ఆపరేషన్లు చేయించామన్నారు. ఈ 100 మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో గుణంపల్లి నారాయణమ్మ వైద్యశాల పర్యవేక్షకుడు వాసుదేవరెడ్డి, భక్తకన్నప్ప గురుకులం ఆవాస కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి, మల్లికార్జున రెడ్డి, రామకృష్ణ, మహేశ్వరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## 4.40 లక్షల సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితురాలికి అందజేసిన ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ.

**ఆళ్లగడ్డ ప్రతినిధి, ఆగస్టు 16,** ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన హుస్సేన్ షా కుటుంబానికి 4 లక్షల 40 వేల రూపాయల సి.యం.రీలీఫ్ ఫండ్ చెక్కునుఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బాధితకుటుంబానికి చెక్కును అందజేశారు చెక్కును అందుకున్న హుస్సేన్ షా కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ కు కృతజ్ఞ తలుతెలియ జేశారు.



## అమరావతి ఛాంపియన్షిప్‌లో శ్రీశైలం నియోజకవర్గాన్ని విజేతగా నిలపాలి: మున్సిపల్ కమిషనర్ బేబీ



**ఆత్మకూరు, ఆగస్టు 16 (నందిపత్రిక):** అమరావతి ఛాంపియన్షిప్‌లో శ్రీశైలం నియోజకవర్గాన్ని విజేతగా నిలబెట్టేలా క్రీడాకారులు కష్టపడి ఆడాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బేబీ పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు కేవీకే స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ కోచింగ్ క్యాంపులను సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, స్పోర్ట్స్ క్లబ్ కోశాధికారి పఠాన్ నాగుర్ ఖాన్‌లతో కలిసి ఆమె రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ బేబీ మాట్లాడుతూ.. ఆత్మకూరు స్టేడియంలో క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తూ, వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మెరిసేలా ప్రోత్సహిస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని దాతలందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆత్మకూరులో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ శిక్షణ శిబిరాలు నిర్వహించడం గర్వకారణమని చెప్పారు. ఈ క్యాంపులో పాల్గొంటున్న క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్న ఒంగోలు గౌతమి ఫౌండేషన్ చైర్మన్ అంకయ్య చౌదరికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ మాట్లాడుతూ.. స్టేడియంలోని క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. శిక్షకులచే మెలకువలు నేర్పిస్తూ క్రీడాకారులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్న స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నాను ఆయన అభినందించారు. స్పోర్ట్స్ క్లబ్ కోశాధికారి పఠాన్ నాగుర్ ఖాన్ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ఉత్సాహంగా పాల్గొని, జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు అబ్దుల్ జబ్బార్, బాక్సింగ్ కోచ్ ఉపేంద్ర, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు అబ్దుల్ హుస్సేన్, ఇతర నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులకు సమ్మె కాలపు ఒప్పందాలు అమలు- చేయాలి.

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలి.**



**బేతంచెర్ల ఆగస్టు 16( నందిపత్రిక ).** మున్సిపాలిటీ రంగంలో పనిచేసే కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ, 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేసి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిఐటియు పట్టణనాయకులు బి.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు ఆఫీసు నందు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మహాత్మా గాంధీ చిత్రపటానికి బేతంచెర్ల నగర పంచాయితీ కార్మిక సంఘం నాయకులు రంగడు, వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరికీ గ్రాట్యుటి సౌకర్యం కల్పించి,12 వ పిఆర్సి ని అమలు చేయాలని కోరారు. నగర పంచాయితీలో పని చేసే కార్మికులందర్నీ పర్మనెంట్ చేసి, రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని వారు కోరారు. ఆప్కా స్ లో పని చేయు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు ఎవరైనా చనిపోతే, వారి స్థానంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలను హైకోర్టు అమలు చేయాలని చెప్పినా కూడా,పాలక ప్రభుత్వాలు పెడచెవిన పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని వారన్నారు. బేతంచెర్ల నగర పంచాయితిలో పనిచేసే కార్మికులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇంటిని నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు పనిచేయకపోతే సమాజం ఏ విధంగా దుర్భర పరిస్థితిలో ఉంటుందో పాలకులకు,ప్రభుత్వ అధికారులకు తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. భవిష్యత్తులో కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేయు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ప్రేమ్ కుమార్, కిరణ్, మహేశ్వరి లక్ష్మీదేవి, మరియమ్మ బాలమ్మ పద్మావతి కమలమ్మ శివమ్మ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ మహాశిల్పి బాల వీరాచారి(1926-2026) శతజయంతి వేడుకలు

**శిల్పకళలకు ప్రాణం పోసిన శిల్పాచార్యుడు బాల వీరాచారి**

**బాల వీరాచారి వీరమ్మ తల్లిదండ్రుల విగ్రహాలను ఆవిష్కరించిన తనయులు - రామకృష్ణమాచార్యులు రవీంద్రాచారి - బాలా వీరాచారి వీరమ్మ తనియులుగా జన్మించడం - పూర్వజన్మ సుకృతం**

**శిల్పి రవీంద్ర చారి - శిల్పకళలతో ఉపాధి పొందుతున్న శిల్పులు**



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 16 నంది పత్రిక** ఆళ్లగడ్డపట్టణంలోని శ్రీ శారద శిల్పకళా మందిరంలో ఆదివారం ఒక మహా చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆళ్లగడ్డ శిల్పకళలకు ఆధ్యు డైన స్వర్గీయ దుర్గడ్డ బాల వీరాచారి వీరమ్మ దంపతుల విగ్రహ ఆవిష్కరణతో పాటు ఆయన శతజయంతి ఉత్సవాలు (1926– 2026) ఆయన కుమారుడు శారద శిల్పకళా మందిరం వ్యవస్థాపకుడు శిల్పి దురుగడ్డ రవీంద్ర ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ లోని శ్రీ శారద శిల్పకళా మందిరం ఆవరణలో మహా శిల్పి దురుగడ్డ బాల వీరాచారి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు డి. రామకృష్ణమాచార్యులు, రవీంద్ర చారి తమ తల్లితండ్రుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహా శిల్పి స్వర్గీయ బాల వీరాచారి పెద్ద కుమారుడు రామకృష్ణమాచార్యులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తమ తండ్రి బాల వీరాచారి ఆళ్లగడ్డ లో శిల్ప కళల అభివృద్ధి కి విశేష కృషి చేశారని కొనియాడారు. గుంప్రమానిదిన్నె గ్రామంలో 1926 లో తమ తండ్రి జన్మించినట్లు తెలిపారు. తమ తండ్రి బాల వీరాచారి ఆళ్లగడ్డలో శిల్పకళలకు ప్రాణం పోశారని ఈ రోజు ఎన్నో కుటుంబాలు శిల్పకళలతో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఆయన తమ హయాంలో ఎన్నో అవార్డులు అందుకున్నారని, 1984వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు శ్రీ శారద శిల్పకళా మందిరాన్ని సందర్శించి బాలవీరచారి ప్రతిభ ను కొనియాడారని తెలిపారు. సావిత్రి భువనేశ్వరి ,శేఖరాచారి దంపతులు పాల్గొన్నారులి పాత్రికేయులను షార్ట్ ఫిలిం దర్శక బృందాన్ని రవీంద్ర చారి దంపతులు ఘనంగా సన్మానించారు

**షార్ట్ ఫిలిం ఆవిష్కరణ** స్వర్గీయ బాల వీరాచారి జీవిత చరిత్ర, విశేషాలతో డైరెక్టర్ బైరం లక్ష్మీ శేఖర్ శేఖర్ తెరకు ఎక్కించిన షార్ట్ ఫిలిం ను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ దురుగడ్డ వంశ కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికై... కలసికట్టుగా పనిచేద్దాం...

**కమిషనర్ ఎం.జయకృష్ణ.**



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 16 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారం, నగర అభివృద్ధికి అన్ని విభాగాల అధికారులు కలసికట్టుగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులకు సూచించారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన జయకృష్ణ ఆదివారం మధ్యాహ్నం అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజల నుండి వచ్చే అన్ని వినతులకు సరైన పరిష్కారం చూపేందుకు ప్రతి అధికారి పనిచేయాలని తెలిపారు. ప్రతి విభాగంలోని అధికారులు మీ విభాగంలో ఉన్న పనులకు కాలపరిమితి పెట్టుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ప్రతి సమస్య పరిష్కారం అర్జీదారుడు సంతృప్తి పడేలా ఉండాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి తాను నిజాయితీగా చేసిన పనిని గర్వంగా కుటుంబసభ్యులకు, స్నేహితులకు చెప్పుకునేలా విధులు నిర్వహించాలని తెలిపారు. అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని తెలిపారు. నగరంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనులు ప్రజలందరూ మెచ్చేలా చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నగరంలో అభివృద్ధి పనులకు నిధులు సమకూరేలా అన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ( ఎస్ ఐ ఆర్) 2026 ను పారదర్శకంగా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఈ.ఈ.రవి, మునిసిపల్ ఇంజనీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిసిపీ దేవి కుమారి, ఏసీపీలు పార్వతిప్రియ, మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్, ఈ డిటి సుధాకర్ నాయక్, డి.ఈ లు, శానిటరీ సూపర్ వైజర్లు, మెప్మా అధికారులు, సూపరింటెండెంట్లు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో పుట్టకు పూజలు చేసిన మహిళలు**



**రుద్రవరం ప్రతినిధి ఆగస్టు 16 (నంది పత్రిక):** మండల కేంద్రమైన రుద్రవరంతో పాటు పరిసర గ్రామాల్లో ఆదివారం నాగుల చవితి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో ఉదయం నుంచే పండుగ వాతావరణం, ఆధ్యాత్మిక సందడి నెలకొంది. రుద్రవరంలోని వ్యవసాయ కార్యాలయం సమీపంలో ఉన్న పుట్ట వద్ద ఉదయం నుంచే మహిళల కోలాహలం కనిపించింది. మహిళలు వేకువజామునే ఉపవాస దీక్షలు చేపట్టి, పుట్ట వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగేంద్రుడికి ప్రీతిపాత్రమైన నువ్వుల పిండి, చలివిడి (సలువ పిండి), కొబ్బరి, పూలు, పాలు తదితర పూజా ద్రవ్యాలను నైవేద్యంగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలోనే కాకుండా పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న నాగుల కట్టల వద్ద కూడా పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తి ప్రపత్తులతో పూజల్లో పాల్గొన్నారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని నాగేంద్రుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలతో రుద్రవరం మండలమంతటా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

# ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న రమేష్



**చాగలమర్రి, ఆగస్టు 16 నంది పత్రిక** జిల్లా కేంద్రమైన నంద్యాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ పోలీస్ అవార్డును కానిస్టేబుల్ రమేష్ అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ న్యాయస్థాన విధుల్లో చూపిన క్రమశిక్షణ, చురుకుదనం, న్యాయవ్యవస్థ పట్ల నిబద్ధత గుర్తించి మంత్రి పరుఖ్,జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా,జిల్లా ఎస్‌పి సునీల్ షోరాన్ చేతుల మీదుగా రమేష్‌కు అవార్డు, ప్రశంసా పత్రం అందజేశారు. అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న రమేష్‌ను పోలీస్ అధికారులు,ఎస్ఐ రాజారెడ్డి,ఏఎస్ఐలు ఖాదర్‌భాష, బీరప్ప,హెచ్‌సిలు రఫి,వెంకటరెడ్డి,లక్ష్మినారాయణ,సహచర పోలీస్ సిబ్బంది,హోంగార్డులు, తదితరులు అభినందించారు

# మహిళలకు ఉచిత బ్యూటీ పార్లర్ కోర్సు శిక్షణ



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 16 . (నంది పత్రిక ):**జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ సూచన మేరకు మహిళలలో శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించాలనే ఉద్దేశంతో రెడ్ క్రాస్ మరియు కేర్ బ్యూటీ అస్తటిక్స్ ట్రైనింగ్ సెంటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని మహిళలకు నెల రోజులపాటు ఉచిత బ్యూటీ పార్లర్ కోర్సు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి డాక్టర్ అరుణ కుమార్ తెలిపారు .స్థానిక కేసీ కెనాల్ కాంపౌండ్ లోని రెడ్ క్రాస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కేర్ బ్యూటీ అస్తెటిక్స్ & ట్రైనింగ్ సెంటర్ మేనేజింగ్ పార్ట్నర్స్ తో కలిసి ఉచిత బ్యూటీ కోర్స్ శిక్షణ పోస్టర్లను రెడ్ క్రాస్ మహిళ నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు వసుంధర దేవి, మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి హలిమ పర్ల, రెడ్ క్రాస్ రిసెప్షనిస్టు కవిత, కేర్ బ్యూటీ పార్లర్ పార్టనర్స్ & ట్రైనర్స్ అవ్వారి లక్ష్మిప్రసన్న, పులిపాటి వసంత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న మహిళలు రెడ్ క్రాస్ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని మొదటి విడతలో కేవలం 50 మందికి మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నామని,భవిష్యత్తులో దాతల సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని కూడా ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వారు తెలిపారు. కేర్ బ్యూటీ అస్తెటిక్స్ ట్రైనింగ్ సెంటర్ మేనేజింగ్ పార్ట్నర్స్ మరియు ట్రైనర్స్ లక్ష్మిప్రసన్న, వసంత లు మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యక్రమాలపై ఆసక్తితో రెడ్ క్రాస్ ద్వారా కనీసం కొంతమంది మహిళలకు ఉపాధి కల్పించాలనే మా సంస్థ యాజమాన్య బృందం అంగీకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని నెల రోజులపాటు జరిగే బ్యూటీ పార్లర్ బేసిక్ శిక్షణ కోర్సులో క్రింది అంశాలను నేర్పించడం జరుగుతుందన్నారు.

## 2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు నరసింహ



**బద్వేలు, ఆగస్టు 16 (నంది పత్రిక):** బద్వేలు నియోజకవర్గం కలసపాడు మండలం తెల్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో "2 ఏళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కలసపాడు మండల యువ నాయకుడు నరసింహ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.అలాగే స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంజూరి సూర్యనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కలసపాడు మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోర్టు కేసు నడుస్తున్నా ఆగని ప్రభుత్వ ఉద్యోగి ఆగడాలు.. డీకేటీ భూమిలో జేసీబీ తో పనులు!

### కోర్టు వివాదంలో ఉన్న భూమిలో ఆదివారం పనులు ప్రారంభం.. అధికారుల మౌనం పై స్థానికుల ఆగ్రహం




**పోరుమామిళ్ల, ఆగస్టు 16: (నంది పత్రిక)** కోర్టులో భూ వివాదం కేసు నడుస్తున్నప్పటికీ వివాదాస్పద డీకేటీ భూమిలో పనులు ఆగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోర్టు కేసు కొనసాగుతుండగానే ఆదివారం జేసీబీ తో పనులు ప్రారంభించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైయస్సార్ కడప జిల్లాపోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1306/2లో 4.96 ఎకరాల భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ భూమి తమకు ప్రభుత్వం డీకేటీ పట్టా ద్వారా మంజూరు చేసిందని చాటకొండు గురయ్య కుటుంబం పేర్కొంటోంది.ఈ భూమిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో డబ్ల్యూ.పి నం .5156/2024, అలాగే బద్వేల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓ.ఎస్. నం .139/2022, ఐ .ఏ . నం .460/2022 కేసులు కొనసాగుతున్నాయి. ఈ వ్యవహారంలో ఇంజక్షన్ ఉత్తర్వులు కూడా ఉన్నాయని బాధిత కుటుంబం చెబుతోంది. అయినప్పటికీ ఆదివారం కల్లూరి రామకృష్ణారెడ్డి (టీచర్) జేసీబీ ని తీసుకువచ్చి వివాదాస్పద స్థలంలో పనులు ప్రారంభించారని ఆరోపణలు ఉన్నాయి. కోర్టు పరిధిలో ఉన్న భూమిలో కేసు తుది నిర్ణయానికి రాకముందే పనులు చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే ఈ భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. డీకేటీ భూమి విషయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది.కోర్టులో కేసు నడుస్తున్నప్పుడు కూడా జేసీబీ తో పనులు ఎలా ప్రారంభమయ్యాయి? కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉంటే వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.భూమిపై తుది తీర్పు వెలువడే వరకు ఎలాంటి నిర్మాణాలు, భూమి స్వరూపం మార్చే పనులు జరగకుండా సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని బాధిత కుటుంబం కోరుతోంది. కోర్టు వ్యవహారం కొనసాగుతున్న సమయంలో జరిగిన ఈ పనులపై రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సోమవారం 17న మాత శ్రీ శ్రీ శ్రీ మహాదేవి 323వ జయంతి మహోత్సవం




**ఆళ్లగడ్డ ప్రతిని ధి ఆగస్టు 16** రేపు సోమవారం 17వ తేదీన జగన్మాత శ్రీశ్రీశ్రీ ఈశ్వరీ మహాదేవి 323వ జయంతి మహోత్సవం పురస్కరించుకొని ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ కాళికా మాత దేవస్థానము నందు కాళికా మాత అమ్మవారికి, గోవిందాయ మాంబా సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి మరియు మాతా ఈశ్వరీదేవి గార్లకు ఉదయం పంచామృతాభిషేకం, తీర్థప్రసాద వినియోగం నిర్వహించబడునని కావున భగవత్ భక్తులు ఈ కార్యక్రమం నందు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి మాతా ఈశ్వరీదేవి వారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థాన కార్యవర్గ కమిటీ వారు తెలియజేశారు..

## యాదావిధిగా నేడు (ఆగస్టు17న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాల లో ప్రజా సమస్య ల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, బ్యూరో చీఫ్ ఆగస్టు16 నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంఆగస్టు 17వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారులి. అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వ యంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడి నట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకో వచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చని సూచించారు. క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి మిమ్మల్ని సంప్రది స్తారని అన్నారు. నడవలేని వారు, మంచానికే పరిమి తమైన వారు, తీవ్రమైన అనారో గ్యంతో బాధపడు తున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకు రాలవద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియ జేయవచ్చని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కా రానికి తక్షణ చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు..

## రూ. 13 కోట్లతో 'దక్షిణ కాశి' భోగేశ్వరస్వామి ఆలయాభివృద్ధి: ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 16 నంది పత్రిక** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన భోగేశ్వరంలో రూ. 13 కోట్ల అంచనా వ్యయంతో శ్రీ శ్రీ శ్రీ పాతాళ భోగేశ్వరస్వామి వారి ఆలయ ప్రాకార మండప నిర్మాణం, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హామీల (అస్యూరెన్స్) కమిటీ చైర్మన్, కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. శనివారం కైకలూరులోని 'కంఫర్ట్ ఇన్' హోటల్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ప్రధాన అంశాలు:** డిపాజిట్ అందజేత: శాంక్షన్ అయిన 5.5 కోట్ల సిజిఎఫ్ నిధులు దేవాలయ అభివృద్ధికి వినియోగపడాలంటే ముందుగా మన కాంట్రిబ్యూషన్ డిపాజిట్ అయిన 83లక్షల 25వేల రూపాయలు జమ చేయాలన్న ప్రభుత్వ నిబంధన మేరకు, దాతల సహకారంతో సేకరించిన రూ. 83 లక్షల 25వేలను శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఈవో కి అందజేశారు.

**అధికారం ఉంటేనే అభివృద్ధి చేస్తామన్నట్టుగా వ్యవహరించిన గత పాలకులు.** గత ప్రభుత్వంలో ఇదే పాతాళ భోగేశ్వరస్వామి ఆలయానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని 100 రూపాయిల స్టాంప్ పేపర్ పై సంతకాలు పెట్టి మరీ ఇచ్చిన నాయకులు అధికారం పోగానే చేతులెత్తేశారు. దేవుడి సమక్షంలో కూడా దొంగ హామీలు ఇచ్చిన చరిత్ర వారికే చెల్లింది అని అన్నారు. అభివృద్ధే ధ్యేయం: నియోజకవర్గంలో జరుగుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన కామినేని గారు... ప్రతిపక్షాలు చేసే అసత్య విమర్శలను ఏమాత్రం పట్టించుకోనని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి ఒక్కటే తమ ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజంపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం :

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి. రాజంపేట సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు.




**రాజంపేట, బ్యూరో చీఫ్ ఆగస్టు 16 నంది పత్రిక** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ రాజంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 16 న ఉచిత రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి.నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు జాల సుమంత్, జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, రాజంపేట సబ్-ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా ఆదివారం హాజరై రక్తదాతలను అభినందించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**రక్తదానం ఎంతో గొప్ప సామాజిక సేవ అని, ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సలు వంటి సందర్భాల్లో రక్తం అవసరమైన వారికి రక్తదాతలు అందించే సహాయం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ఎస్ఎఫ్ఐ ముందుండి పనిచేస్తుందని నాయకులు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత, సేవా భావం, మానవతా విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువతలో రక్తదానంపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా ఇటువంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం యువత ముందుకు రావాలని వారు కోరారు. "రక్తదానం ప్రాణదానం" అనే స్ఫూర్తితో యువత పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు, యువత, ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ఎస్ఎఫ్ఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వైద్య సిబ్బంది, రక్తదాతలు, విద్యార్థులు, యువత మరియు స్థానిక ప్రజలకు ఎస్ఎఫ్ఐ రాజంపేట మండల కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెపిపారు ఈ కార్యక్రమంలో రాజంపేట ఎస్ఎఫ్ఐ మండల నాయకులు స్విద్దిక్, ఖాయిఫ, అజెమ్, నవీద్, రూపేష్, చిన్ను, గణేష్, సతీష్. పాల్గొన్నారు.




## నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, బ్యూరో చీఫ్ ఆగస్టు 16 నంది పత్రిక** నందిగామ పట్టణ వాస్తవ్యులు గోనెల శ్రీని వాసరావు వెంకటరమణ గార్ల కుమారుని, కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఆదివారం నాడు నందిగామ పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపం నందు జరిగిన వేడుకలో పాల్గొని చి. నవదీప్, చి. శశి హాసినిలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## పరమటూరులో 14 మంది రైతుల కాపరు వైర్లు చోరీ

### విజృంభిస్తున్న కాపర్ వైర్ దొంగలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 16 :** కాపర్ దొంగలు విజృంభిస్తున్నారు. రైతులకు కంటిమీద కు నుకు లేకుండా చేస్తున్నారు. తమ ప్రయత్నాలకు ఎలాంటి అడ్డు అదుపు లేదంటూ, పోలీసు శాఖకే సవాల్ విసిరే విధంగా తమ ప్రయత్నాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. బండి ఆత్మకూరు మండలంలో వరుసగా కాపరువైర్లను ఎత్తుకెళు తూ కాపర్ దొంగలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అదు ను చూసి కాపర్ దొంగతనాలకు పాల్పడుతూ రైతుల మదిలో ఆందోళనను రేకెత్తిస్తున్నారు. ఎలినో ప్రభావం కారణంగా నీళ్లు కాలువలకు రాని పక్షంలో, కుందూ కాలువల వెంట రైతులు వారిని సాగు చేసి రాత్రి పగలు పొలాలను నీటితో తడుపుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్న రైతుల కష్టాలను కాపర్ దొంగలు భగ్నం చేస్తున్నారు. ఈ నెల 10వ తేదీన కుందు నది వెంట మోటార్లు వేసుకున్న రైతులకు సంబంధించిన 60 మోటార్ల కాపర్ వైర్లను ఎత్తుకెళ్లారు. ఈనెల 13న మరో 80 మంది రైతులకు చెందిన విద్యుత్ వైర్లను కూడా కాపర్ దొంగలు అపహరించుకొని వెళ్లారు. తాజాగా పరమటూరు గ్రామంలో కాలువ వెంట ఉన్న 14 మంది రైతులకు సంబంధించిన కాపర్ వైర్లను కూడా ఎత్తుకెళ్లడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కైప శ్రీనివాసరెడ్డి పిక్కలి రమణ చాకలి రాంబాబు గంటా శీను రవి శ్రీనివాసులు బాబా దస్తగిరి రైతులకు చెందిన కాపర్ వైర్లను ఎత్తుకొని వెళ్లారని ఆ గ్రామ రైతులు పేర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది కాపర్ దొంగలు వైర్లను ఎత్తుకొని వెళ్తున్నారని అన్నదాతలు కలత చెందుతున్నారు. కాపర్ దొంగలు ఆగడాలకు అడ్డుకట్ట వేసేవారే లేరా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఒక మీటరు కాపర్ వైరు విలువ 150 రూపాయల దాకా ఉంటుందని, చీటికిమాటికి తమ వైర్లను దొంగలు ఎత్తుకెళుతుంటే, ఎన్నిసార్లని మళ్ళీ వైర్లు తెచ్చుకొని నీటి కోసం కాకపోతే అంటూ రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## బాలికలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి ఎంపీడీవో నూర్జహాన్ బేగం





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 16 నంది పత్రిక:** బాలికలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎంపీడీవో నూర్జహాన్ అన్నారు. పట్టణంలోని కె.వి.కె. ఇండోర్ స్టేడియంలో అస్మిత సెపక్ తక్రా లీగ్ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో నూర్జహాన్ హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాలికలను క్రీడారంగంలో ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అస్మిత లీగ్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన వారికి విద్య, ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడల ద్వారా బాలికల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సెపక్ తక్రా నంద్యాల జిల్లా చైర్మన్ నరసింహ రెడ్డి పాల్గొని విజేతలైన వారు ప్రథమ స్థానం దొర్నిపాడు జడ్పీ హైస్కూల్ బాలికలు, విభాగం, ద్వితీయ స్థానం కోట కందుకూరు జడ్పీ హైస్కూల్ బాలికలు, తృతీయ స్థానం పేరు సోముల జడ్పీ హైస్కూల్ బాలికలు, నాలుగో స్థానం ఉయ్యాలవాడ మోడల్ స్కూల్ బాలికలు, వీరందరికీ బహుమతి ప్రధానం చేశారు. పోటీలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలుకు చెందిన పర్యవేక్షకులు కార్తికేయన్ పర్యవేక్షించారు. రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జితిన్ సింగ్, జి. శ్రీనివాసులు, పోటీల నిర్వహణ కార్యదర్శి రిషికేష్ విష్ణువర్ధన్ రెడ్డి, దేవేంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల నిర్వహణలో సుమారు 20 మంది పీడీలు, పీఈటీలు పాల్గొని క్రీడాకారిణులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాడాలి - ఎస్ డి పి ఐ జాఫర్



**ఆళ్లగడ్డ: ప్రతినిధి ఆగస్టు 16 నంది పత్రిక** గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని జిల్లా ఎస్డిపిఐ కమిటీ సభ్యులు జాఫర్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్డిపిఐ కార్యాలయంలో ఆళ్లగడ్డ అసెంబ్లీ అధ్యక్షులు ముక్తర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో చురుకుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అధ్యక్షులు ముక్తార్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ అసెంబ్లీ పరిధిలో ఎస్డిపిఐ ని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తరించి, ప్రజలకు చేరువగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. కాగా రాబోయే ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకుని, పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులుగా మున్నా, కార్యదర్శిగా లతీఫ్

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 16 నంది పత్రిక:** పట్టణంలో ఎస్ఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల నూతన కమిటీని ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మున్నా , కార్యదర్శిగా లతీఫ్, ఉపాధ్యక్షులుగా విగ్నేష్, సంతోష్, జాన్ , బాబు సహాయ కార్యదర్శులుగా సాగర్, దస్తగిరి, సాయి, కమిటీ సభ్యులుగా 11 మందితో నూతన మండల కమిటీని ఎకిగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులు మున్నా, లతీఫ్ మాట్లాడుతూ మండలంలోని విద్యారంగ సమస్యలు, విద్యార్థులపై అన్యాయం, అక్రమ ఫీజులు వసూళ్లు, విద్యార్థుల హక్కుల ఉల్లంఘటన సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని, ప్రభుత్వ విద్యారంగ రక్షణ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.



# సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగష్టు, 16 నంది పత్రిక:** సామాజిక విప్లవకారుడు, సంఘ సంస్కర్త సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్లో ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర సంగ్రామ సమయంలో తెల్లదొరలను దేశం నుండి తరిమివేయడంలో ఆయన చూపిన పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న ఒక సంఘ సంస్కర్త. అంటరానితనానికి వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడారని, అట్టడుగు వర్గాలు, గ్రామీణ సమాజాల అభ్యున్నతికి, వారి హక్కుల కోసం కృషి చేశారన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న రైతుకార్మిక పక్షపాతి అని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# రేపు భోగాపురంలో దిగే తొలి విమానం ఇదే.. ప్రయాణికులకు గిఫ్టులు!

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరుతూ, భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు ఈ అర్ధరాత్రి తర్వాత ప్రారంభమవుతున్నాయి. ఈ చారిత్రక ఘట్టానికి నాంది పలుకుతూ హైదరాబాద్ నుంచి ఇండిగో విమానం తొలిసారిగా ఇక్కడి రన్‌వేపై అడుగుపెట్టనుంది. ఈ అపురూప క్షణంతో ఈ ప్రాంత విమానయాన చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలు కానుంది. విమానాశ్రయ ప్రారంభోత్సవంలో భాగంగా తొలి విమానంగా ఇండిగోకు చెందిన 6ఙ6408 ఫ్లైట్ హైదరాబాద్ నుంచి ఉదయం 6:45 గంటలకు భోగాపురంలో ల్యాండ్ అవుతుంది. ఆ తర్వాత కొద్దిసేపటికే, ఉదయం 7:30 గంటలకు బెంగళూరు నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ×శ2064 విమానం కూడా ఇక్కడికి చేరుకుంటుంది. ఈ రెండు విమానాల రాకతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభంమవుతాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని అధికారులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం 6 గంటలకు చెక్-ఇన్ హాల్‌లో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభిస్తారు. అనంతరం, తొలి ప్రయాణికులకు బోర్డింగ్ పాసులు అందజేసి, ఎయిర్‌లైన్స్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోనున్నారు. తొలి విమానాల్లో వచ్చిన ప్రయాణికులకు అధికారులు ప్రత్యేక రీతిలో స్వాగతం పలకనున్నారు. వారికి స్థానిక సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఏటికొప్పాక బొమ్మలు, ఫస్ట్-ఫ్లైట్ సర్టిఫికెట్లతో కూడిన గూడీ బ్యాగ్‌లను కానుకలుగా అందజేయనున్నారు. ఇదిలా ఉండగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 20 వరకు హై అలర్ట్ కొనసాగుతున్న నేపథ్యంలో విమానాశ్రయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలులో ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులు భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు.

# జర్నలిస్టులకు రైల్వే పాస్‌ల పునరుద్ధరణ కోసం కృషి చేస్తా

**- ఏపీజేఎఫ్ నేతలకు కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హామీ**

**- జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఏపీజేఎఫ్ ఫౌండర్ ప్రెసిడెంట్ కృష్ణాంజనేయులు**



**గుంటూరు, బ్యూరో చీఫ్ ఆగస్టు 16, నంది పత్రిక** అర్హులైన జర్నలిస్టులకు గతంలో మంజూరు చేసిన విధంగా రైల్వే పాస్‌లు పునరుద్ధరించేలా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి తగిన విధంగా కృషి చేస్తానని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం (ఏపీజేఎఫ్) ఫౌండర్ ప్రెసిడెంట్ చెవుల కృష్ణాంజనేయులు ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఆదివారం కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా రైల్వే పాస్‌లు, ప్రయాణ రాయితీతో పాటు సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం, గుంటూరులో ప్రెస్ క్లబ్ ఏర్పాటు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులు తమ వృత్తిపరమైన బాధ్యతల్లో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు దేశవ్యాప్తంగా ప్రయాణించాల్సి ఉంటుందని కృష్ణాంజనేయులు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అర్హులైన జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉన్న విధంగానే, గతంలో రైళ్లలో కూడా జర్నలిస్టులకు 50 శాతం వరకు ప్రయాణ రాయితీతో పాటు ప్రత్యేక రైల్వే పాస్ సౌకర్యం ఉండేదని తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులకు అందుబాటులో ఉన్న రైల్వే పాస్/ప్రయాణ రాయితీ సౌకర్యం నిలిచిపోవడంతో వృత్తిపరమైన విధులు నిర్వహించే జర్నలిస్టులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి రాబోయే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఈ అంశాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, అర్హత కలిగిన జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఏపీజేఎఫ్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 60 ఏళ్లు నిండిన లేదా 25 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం, గుంటూరు జిల్లాలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం వంటి అంశాలను కూడా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, రైల్వే పాస్ అంశాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యల కోసం ప్రయత్నిస్తానని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించినట్లు ఏపీజేఎఫ్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెవుల రంగారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్య నాయక్, బొప్పరాజు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, హలీమ్, కె.వి.కె. శర్మ, జహరుల్లా, వీరయ్య, ఎల్ఐసీ వేణుగోపాల్, వెంకట్రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 'మన రన్2026' రెండో ఎడిషన్





## జెండా ఊపి రన్‌ను ప్రారంభించిన హైదరాబాద్ సీపీ సజ్జనా నార్, డీసీపీ అన్నపూర్ణ

**హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఆగస్టు 16, నంది పత్రిక** 2026: ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచాలనే సందేశంతో చీవ్షశీతీఎ18 ఆధ్వర్యంలో, చీవ్షం18 తెలుగు సంయుక్తంగా నిర్వహించిన 'మన రన్2026' రెండో ఎడిషన్ ఆదివారం గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ఉత్సాహంగా జరిగింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, సైబరాబాద్ అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, చీవ్షం18 డిప్యూటీ ఎడిటర్ పీవీ రమణ కుమార్, కార్యక్రమ నిర్వాహకులు కలిసి జెండా ఊపి 'మన రన్2026'ను ప్రారంభించారు. ఉదయం 5.30 గంటల నుంచే గచ్చిబౌలి స్టేడియం రన్నర్లతో సందడిగా మారింది. పిల్లలు, యువత, కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు సహా సుమారు 5 వేల మంది ఉత్సాహంగా వివిధ రన్ కేటగిరీల్లో పాల్గొన్నారు. ఫిట్‌నెస్‌ను ప్రజల జీవనశైలిలో భాగం చేయడం, అన్ని వయసుల వారిని శారీరక దారుఢ్యం వైపు ప్రోత్సహించడం, ఆరోగ్య చైతన్యాన్ని పెంచడం, కమ్యూనిటీ స్పిరిట్‌ను బలోపేతం చేయడం 'మన రన్' ప్రధాన లక్ష్యాలని నిర్వాహకులు తెలిపారు. గత ఎడిషన్‌లో 4 వేల మందికి పైగా పాల్గొనగా, ఈసారి మరింత విస్తృత స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: సీపీ సజ్జనార్**

ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ యువత ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. "యువత ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అభినందిస్తున్నాను" అని అన్నారు. యువత వ్యసనాల బారిన పడి విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని సీపీ అన్నారు. మద్యపానం సేవించి వాహనం నడపడం నేరమనిడ అలాంటి వాటిని నివారించేందుకే డ్రంకన్ డ్రైవ్ లు నిర్వహిస్తామని చెప్పారు.

ప్రతిరోజూ ఫిట్‌నెస్‌కు సమయం కేటాయించాలి: డీసీపీ అన్నపూర్ణ డీసీపీ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. "ప్రతిరోజూ వాకింగ్, రన్నింగ్ లేదా వ్యాయామం కోసం కొంత సమయం కేటాయించాలి. యువత డ్రగ్స్‌కు 'నో' చెప్పి ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎంచుకోవాలి. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం" అని అన్నారు.

**1ఖ నుంచి 10ఖ వరకు రన్ కేటగిరీలు**

'మన రన్2026'లో పిల్లల కోసం 1ఖ, 2ఖ కిడ్స్ ఫన్ రన్స్, 2ఖ కాస్ట్యూమ్ రన్, 3ఖ వాక్‌థాన్, 5ఖ, 10ఖ ఫన్ రన్స్‌తో పాటు 5ఖ, 10ఖ టైమ్డ్ రన్స్ నిర్వహించారు. టైమ్డ్ రన్‌లలో ఓపెన్, వెటరన్ విభాగాల్లో పురుషులు, మహిళలు పోటీపడ్డారు. మొత్తం రూ.3 లక్షల ప్రైజ్ పూల్ ప్రకటించారు. టైమ్డ్ రన్‌లకు చిప్ టైమింగ్ సదుపాయం కల్పించగా, పాల్గొన్న రన్నర్లకు టీ-షర్ట్, బిబ్, ఫినిషర్ మెడల్ అందించారు.

**విజేతలకు బహుమతులు, నగదు పురస్కారాలు**

10ఖ, 5ఖ టైమ్డ్ రన్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, మెడల్స్‌తో పాటు నగదు పురస్కారాలను అందజేశారు. 10ఖ ఓపెన్ పురుషుల విభాగంలో శరద్ అహిరే (30:30) ప్రథమ, రోహిత్ బిన్నర్ (30:35) ద్వితీయ, చైతన్య రూప్‌నర్ (30:41) తృతీయ స్థానాల్లో నిలిచారు. 10ఖ ఓపెన్ మహిళల విభాగంలో యామిని ఠాకరే (37:30) మొదటి, సాక్షి పోలోజ్వర్ (38:10) రెండో, గడ్డం రాజేశ్వరి (41:55) మూడో స్థానాలు సాధించారు. 10ఖ వెటరన్ పురుషుల విభాగంలో ప్రమోద్ ఉర్కుడే (35:25), ఏ.ఎం.ఆర్.పీ. (35:37), భాస్కర్ కాంబ్లే (36:22) వరుసగా తొలి మూడు స్థానాలు సాధించగా, వెటరన్ మహిళల విభాగంలో సుపర్ణా దాస్ (50:16), క్షీరసాగర రామాస్మిత (53:04), వందనా సింగ్ (54:45) విజేతలుగా నిలిచారు. 5ఖ ఓపెన్ పురుషుల విభాగంలో దాదా షింగడే (15:27), అనికేత్ దేశ్‌ముఖ్ (15:29), లవ్ చౌధరీ (15:33) తొలి మూడు స్థానాలు సాధించారు. 5ఖ ఓపెన్ మహిళల విభాగంలో శివానీ సాహు (18:49), కోడవత్ స్వప్న (19:08), అంజలి పండిత్ (20:16) వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 5ఖ వెటరన్ పురుషుల విభాగంలో సంతు జీవా వార్డే (18:07), ఏ.ఆర్.పీ. (18:38), రంజిత్ కన్నార్కర్ (19:47), వెటరన్ మహిళల విభాగంలో జ్యోతి ప్రోవా దత్తా ఖానికర్ (27:31), సవితా శాస్త్రి (29:51), ఉషా దీప్‌చంద్ పాటిల్ (39:58) తొలి మూడు స్థానాలను సాధించారు. 'మన రన్2026' రెండో ఎడిషన్ విజయవంతంగా ముగియడంతో హైదరాబాద్‌లో ఫిట్‌నెస్ సంస్కృతికి మరింత ఊతం లభించింది. "ఆరోగ్యం కోసం పరుగెత్తండి.. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లింది.





# సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో తండాల్లో పర్యటన

**ట్రైబల్ హ్యూమన్ హెల్త్ కేర్ ప్రాజెక్టులో భాగంగా రక్తపోటు, మధుమేహ పరీక్షలు ఆరోగ్య నియమాలపై అవగాహన**



**అనంతపురం చెన్నేకొత్తపల్లి, బ్యూరో చీఫ్ ఆగష్టు 16 నంది పత్రిక:** సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రైబల్ హ్యూమన్ హెల్త్ కేర్ ప్రాజెక్టులో భాగంగా పలు గ్రామాలు, తండాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం ప్రజలకు రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సంరక్షణపై సూచనలు అందించింది. ఈ సందర్భంగా బృందం గంగినేపల్లి, పాత తండా, కొత్త తండా, బొగ్గు తండా, మేకేనాయక్ తండా ప్రాంతాల్లో పర్యటించింది. స్థానిక ప్రజలకు రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటించాలని సూచించారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో కూరగాయలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. ముఖ్యంగా గర్భిణీలు ప్రతిరోజూ పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని వివరించారు. మారుమూల తండాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం హ్యూమన్ హెల్త్ కేర్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి భజన మండలి జిల్లా అధ్యక్షుడు కొలిచెర్ల సత్యనారాయణమూర్తి, మెడికల్ ఇన్‌చార్జి సి.ఆర్. రావు , వైద్యులు, త్రీ జోన్ జోనల్ ఇంచార్జి ఓబుళంపల్లి కే.సి. పెద్దన్న, సబ్‌జోన్ కోఆర్డినేటర్ జయకుమార్, శ్రీనివాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన.

**- చెర్లోపల్లి ఎన్నారై జూనియర్ కాలేజ్ హాస్టల్‌లో అవగాహన కార్యక్రమం.**

**- మహిళలు, పిల్లలపై నేరాలు, సైబర్ నేరాలపై అవగాహన.**

**- సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ల అధిక వినియోగంపై సూచనలు.**

**- సుమారు 250 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.**



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 16 నంది పత్రిక** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్, తిరుపతి ఇన్‌స్పెక్టర్ శ్రీ మి. థమీమ్ అహ్మద్ గారు శక్తి టీమ్‌తో కలిసి తిరుపతి రూరల్ పరిధిలోని చెర్లోపల్లి ఎన్నారై జూనియర్ కాలేజ్ హాస్టల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, సైబర్ నేరాలు, అపరిచితులు మరియు చెడు స్నేహాల వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లను అధికంగా వినియోగించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పోలీస్ సేఫ్టీ యాప్స్, పోలీస్ మరియు ఇతర అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను అవసరమైన సమయంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, తమ లక్ష్యాలను నిర్దేశించుకుని చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# దశాబ్ది గణేష్ ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలిలో ఘనంగా గణేష్ నవరాత్రులు: బ్రోచర్ విడుదల చేసిన ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి**

**సెప్టెంబర్ 14 నుంచి దశాబ్ది గణేష్ ఉత్సవాలు: బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు.. బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య**

**కలుగోల శాంభవి ఆలయంలో దశాబ్ది గణేష్ వేడుకలు.. బ్రోచర్ విడుదల**

**నెల్లూరు బ్యూరో చీఫ్ ఆగస్టు 16 నంది పత్రిక** కావలి పట్టణంలోని కలుగోల శాంభవి దేవస్థాన ప్రాంగణంలోనిర్వహించ నున్న దశాబ్ది గణేష్ నవరాత్రి ఉత్సవాల బ్రోచర్‌ను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14 నుంచి 23 వరకు ఈ ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారి మిత్రబృందం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి, పూజా కార్యక్రమాల వివరాలతో రూపొందించిన బ్రోచర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలుతెలియజేస్తూ, ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అత్యంతవైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి వెంకటేశ్వర్లు మిత్రబృందంతో పాటు పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



